# జీవప్రతిమ

మసక చీకటిలో విసురుగా వచ్చి అలసటగా ఆగింది రైలు.

పసిమిరంగు చీరెతో ముసిముసి నవ్వులు ఒలకబోస్తూ విలాసంగా దిగింది సరస్వతి.

పరాకుగా వున్న స్టేషన్‌మాస్టర్ రాజారావు ఆ దివ్యమంగళ విగ్రహాన్ని చూచి అదిరిపడి లేచాడు. టికెటింగ్ పోర్టరుగా పనిచేస్తున్న వెంకటయ్యకు హార్ట్ ఫెయిల్ అయినంత పనయ్యింది. బయట ఎవరితోనో లోకాభిరామాయణం మాట్లాడుతున్న చిన్న మాస్టరు వెంకట్రావు స్పీచ్‌కి ఫుల్‌స్టాప్ పడింది.

'ఎవరీమె?' స్టేషన్ మాస్టరుగారి హృదయ కుహరంలో గర్జించిన ఒకే ఒక ప్రశ్న.

'ఎంత మోతగా వుంది!' వెంకటయ్య మనస్సులో కేరింతలు కొట్టిన తలంపు.

'ఎవరీ తెలుగువనితాల మరుగున దాగిన చంద్రరేఖ!' చిన్న మాస్టరు వెంకట్రావు రసిక హృదయంలో జనించిన అనివార్యమైన ఊహల పోకడ.

''ఈ రోజుల స్టేషన్ బోసిపోయిన చెట్లమధ్య వికసించిన వృక్షంలా వుంది' రాజారావు ఊహించిన ప్రత్యక్షకల్పనైన ఉపమాలంకారం.

'ఈయాల స్టేషన్‌లో సినిమాస్టారు దిగినట్టుగా వుంది' తరచుగా జరుగుతున్న సంఘటనలకు సమాన కల్పన చేసిన వెంకటయ్య మనస్సులో అనుకొన్న ఉపమాలంకారం.

''ఈనాడు నందనవనానికి విహారానికి దిగిన సుందర దేవాంగన లాగా—పుష్పకంలాంటి రైల్లో నుండి [illegible]లోనుండి దిగిన అభినవ అప్సరస' వెంకట్రావు ఊహాతీతమైన ఆలోచనలకు సమానమైన ఉత్ప్రేక్షాలంకారానికి నేటి సాకారరూపం.

ముగ్గురూ నిశ్చేష్టులైపోయారు.

ముగ్గురి హృదయాల్లో సరస్వతి సాక్షాత్కారం అయింది.

గార్డు రామమూర్తి 'మిస్టర్ రాజారావ్! టైం అయింది. బెల్ కొట్టరేమిటి?' అన్నాడు. రాజారావు ఈ లోకానికి వచ్చాడు.

'వెంకటయ్యా! ఏమిటయ్యా! అలా నుంచున్నావ్? టిక్కెట్లు—టిక్కెట్లు తీసుకొన్నావా? పద పద. పాసింజర్లు వెళ్తున్నారు' అన్నాడు. అటువైపు చూస్తూ, బెల్ కొట్టడానికి వెళ్తూ. మాస్టరు బెల్ కొట్టగానే బండి వికృతంగా కూతలేస్తూ ఎందుకొచ్చిన శ్రమ అంటూ కదిలి వెళ్ళింది.

బండి దిగిన సరస్వతి హంసలాగా నెమ్మదిగా నడుస్తోంది గేటుకు చూపులు చూస్తూ. ఆమెకు ముందు ఇద్దరు ముగ్గురు ప్యాసింజర్లు వెళ్ళిపోయారు. టిక్కెట్లు తీసుకొనడానికి వెళ్ళిన వెంకటయ్య ఎవరినీ అడుగకుండా ముందుగా సరస్వతి దగ్గరకు వెళ్ళి 'ఇదిగో! టికెటిస్తారా?' అన్నాడు.

ఆమె మాట్లాడలేదు మౌనంగా వెళ్తోంది.

'ఇదిగో! మిమ్మల్నే. టికెటిస్తారా?' వెంకటయ్య చేయి చాపుతూ అన్నాడు.

ఆమె నెమ్మదిగా సోగ కాటుక కన్నులు వెంకటయ్య వైపు త్రిప్పింది. నాజూగ్గా వున్న సన్నని పెదవుల నుండి నారగా నవ్వును ప్రసరింపజేసింది. వెంకటయ్య పని అయిపోయింది. ఆ సౌందర్యపు భారాన్ని సహించలేకపోయాడు. ఏ లోకంలోనో వర్ణనాతీతమైన ఆనందపు ప్రవాహంలో మునకలేస్తున్నట్లు వుంది వెంకటయ్య పరిస్థితి. ఆమె చూపులు వెంకటయ్య కార్య నిర్వహణకు సంకెళ్ళు అయ్యాయి. ఆమెను ఇక టిక్కెట్టు అడగలేకపోయాడు. మిగతా ప్యాసింజర్లను టిక్కెట్లు అడిగి తియ్యని కలల వెచ్చని కౌగిలిలో సోలిపోయి టిక్కెట్లు మాస్టరు గారికి యిచ్చాడు.

'అందర్నీ అడిగావా?' రాజారావు అడిగాడు ఇంకొక ప్రశ్న అడుగుతూ.

'భాను'

'అందరూ ఇచ్చిరిగా!' వెంకటయ్య అన్నాడు.

'ఆ అమ్మాయిని అడిగావా? ఇచ్చిందా?' అన్నాడు రాజారావు.

'ముందస్తుగా యిచ్చింది ఆమెగదా!' చిన్న అబద్ధం సునాయాసంగా ఆడేశాడు వెంకటయ్య.

'సరే గేటు తీసెయ్' అని రాజారావు అనగానే అక్కడకు వెళ్ళాడు వెంకటయ్య.

అంతవరకూ శిలా ప్రతిమలా నిల్చుండిపోయిన వెంకట్రావు స్టేషన్‌లోనికి వచ్చి కూర్చొంటూ 'పిచ్చి కెందుకు చెప్పారండీ టిక్కెట్లు తీసుకోమని? వెధవ పెద్ద పురానాగా అడుగుతాడు. మీరు తీసుకోలేక పోయ్యారా?' అన్నాడు ఆమె చేతిలోనుండి టిక్కెట్టు తీసుకునే భాగ్యం అనవసరంగా ఎందుకు వదులుకున్నారు?—అన్నట్లు ధ్వనిస్తున్న మాటలతో.

రాజారావు కొంచెం ఆలోచించి పెన్సిలు పోగొట్టుకున్నవాడి పోజుపెట్టి 'ఈ సారి నేనే అడుగుతాను లెండి' అన్నాడు.

ఆ రోజునుండి రాజారావుకు ఆమెను పలకరించాలని అభిలాష హెచ్చయింది. 'మళ్ళా రాకపోతుందా? టిక్కెట్టు కొనకపోతుందా?' అని తనలో తాను ప్రశ్నలు వేసుకుని సమాధానాలు చెప్పుకున్నాడు.

వెంకట్రావు (చిన్న మాస్టరు) యిలా అనుకొన్నాడు: 'నాకు వెధవ నైట్ డ్యూటీ. పగలుడ్యూటీ అయినట్లైతే హాయిగా కోమలాంగులను సుఖంగా చూడవచ్చు. వారి ముఖారవిందాల్ని కనులారా గాంచవచ్చు. ముఖ్యంగా ఈ రోజు దిగినలాంటి యువతుల ముఖమన్నా కనబడేది. ఏమైనా సరే కొన్ని రోజులు డే—డ్యూటీ చేయాలి. జన్మానికో శివరాత్రి లేకపోతే ఎలా?'

వెంకటయ్యకు ఆమె సౌందర్యాన్ని సింహావలోకనం చేసుకోవడంలో సరిపోయింది.

ఒక రోజు జరిగిపోయింది. సరస్వతి రాలేదు స్టేషనుకు. రాజారావుకు ఏమీ తోచింది కాదు.

మరుసటి రోజు.

దిగింది సరస్వతి రైలుకు. రాజారావు ప్రాణం కుదుట పడింది. ఆమెను పలకరించి టిక్కెట్టు అడగందే లాభం లేదు అనుకొన్నాడు. బెల్ కొట్టడాన్ని వెంకటయ్యకు పురమాయించి తాను టిక్కెట్లు తీసుకొనడానికి వెళ్ళాడు. సరస్వతి నెమ్మదిగా, సున్నితంగా అడుగులో అడుగువేసుకుంటూ పరిసరాల్ని పరిశీలిస్తూ నడుస్తుంది.

రాజారావు ఆమెకు దగ్గరగా వెళ్ళాడు.

''టికెట్ ప్లీజ్' మాంచి స్టయిల్‌గా అడిగాడు.

ఆమె ఒక్క క్షణం ఆగింది అతన్ని చూడకుండా. రాజారావు మరలా 'టికెట్....' అనగానే—

ఆమె అతనివైపు ప్రక్కగా ('సైడ్‌పోజ్‌లో') తిరిగింది. విశాల నిమీలిత నేత్రాలతో రెప్పలాడిస్తూ అతనివైపు చూచింది. ఆమె సన్నని పెదవుల చివరి భాగంలోనుండి ఒక చిరునవ్వు తెర తొంగి చూచింది. రాజారావుకు కొంచెం స్పృహ తప్పింది. అంతలో ఆమె సన్నని పలుచని పయ్యెద కొంచెం సవరించుకొంది. ఆమె నీల కుంతలాల్లో తురిమిన సన్న జాజుల పరిమళం ప్రక్కనవున్న మేడిచెట్టు మీద నుండి వీచిన గాలితో రాజారావుపైకి వీచింది. రాజారావు స్వర్గానికి బెత్తెడు దూరంలో ఉన్నాడు. అనాలోచితంగా ఆమెతో రెండు మూడు అడుగులు కూడా వేశాడు.

అంతలో 'మాస్టరు గారూ! టిక్కెట్లండీ' అనగానే స్టేషన్ వాతావరణంలోనికి వచ్చాడు రాజారావు. ఇద్దరు ప్యాసింజర్లు రాజారావు అవస్థను చూచి నవ్వుతూ టిక్కెట్లిచ్చి వెళ్ళడం కూడా జరిగింది. ఆమె పది గజాలు వెళ్ళింది. రాజారావు ప్రతిమలాగా నిలబడి ఆమె వెళ్ళిన దిక్కు చూస్తూ కొద్ది నిముషాలు ఉండి స్టేషన్‌లోనికి వెళ్ళాడు.


వెంకటయ్య ''టిక్కెట్లు నేను తీసుకొనేవాణ్ణిగా' అని గొణుక్కున్నాడు.

రాజారావు సరస్వతి సమ్మోహనాస్త్ర ప్రసక్తిలో మునిగిపోయ్యాడు.

అంతలో సైకిలుమీద వచ్చిన వెంకట్రావు హడావుడిగా స్టేషన్‌లోనికి వచ్చి 'మాస్టరుగారూ నాకోసం ఎవరన్నా వచ్చారా?' అన్నాడు కూర్చొంటూ.

'ఆ..... ఎవరూ రాలేదండీ' అన్నాడు పరధ్యానంగా.

'మరి....నిన్న వచ్చిన....ఆవిడ వచ్చిందా' అన్నాడు వెంకట్రావు అసలు ఉద్దేశ్యాన్ని సాధ్యమైనంత వరకు వెలువరిస్తూ.



రాజారావు క్షణంసేపు నిరుత్తరుడయ్యాడు. ఎలా సమాధానం ఇవ్వాలో అర్థం కాలేదు.

చివరకు 'ఈ బండిలోనే దిగిందండీ' నసుగుతూ క్రింగుతూ అడిగాడు.

'టిక్కెట్టు అడిగారూ?' వెంకట్రావు ఆత్రుతగా అడిగాడు.

'ఊ...ఇచ్చింది కూడా' గర్వంగా ధ్వనించాయి మాటలు.

వెంకట్రావు ప్రశాంతపడిపోయాడు కొంతసేపు. లోలో తాను ఏవో తర్కించుకొన్నాడు. రాజారావు సరస్వతి అందాన్ని నెమరు వేసుకుంటున్నాడు. వెంకట్రావు బయటకు వెళ్ళాడు.

'రాజారావుగారూ! మీతో పనుందండీ!' అన్నాడు వెంకట్రావు.

'ఏమిటండీ అది' ఆశ్చర్యంగా అన్నాడు రాజారావు.

'ఏమీ లేదు. నాకు రెండు రోజులు టి—డ్యూటీ చేయాలని వుంది. ఎందుకంటే పగలు బండిలో నాకు తెలిసిన వాళ్ళు కొందరు రేపో, ఎల్లుండో వస్తారట. ఇక్కడ దిగరు. డ్యూటీ లో వుంటే ఇంటినుంచి రావడం పోవడం శ్రమ. నీకలా డ్యూటీచేస్తూ అన్ని విషయాలూ చూసుకో వచ్చు. ఏమంటారు?' అన్నాడు.

రాజారావు కొంచెంసేపు మౌనం వహించాడు.

'మీకు అంత అవసరమైతే వచ్చేవారంనుండి టి—డ్యూటీ చేయండి' అన్నాడు నెమ్మదిగా.

"ఇదిగో టిక్కెట్టిచ్చాడా" అన్నాడు వెంకటయ్య.

'అప్పు అలా నిలుకావండీ. నా చెప్పిగా యుండాక దారలం' అన్నాడు నిశ్చితంగా.

రాజారావు ఇక లాభంలేదనుకొని ఆది వరకు వెంకట్రావు తనకు డ్యూటీలో చేసిన సహాయాన్ని పురస్కరించుకొని చివరకు 'సరేనండీ' అన్నాడు.

ఆ రోజు రాజారావుకు సరస్వతిని గురించిన ఆలోచనలతో గడిచిపోయింది.

మరునాటిరోజు వెంకట్రావు డ్యూటీకివచ్చాడు.

ఆ రోజు వెంకట్రావుకు సరస్వతి ఆలోచన రాసాగింది. మొదటి రోజు చూచిన ఆమె విగ్రహం కళ్ళకుకట్టినట్లు కనపడేది. ఒక సంఘటనగాని, ఒక విషయంగాని మనస్సులో లీనమై ముద్రవేస్ అయినట్లయితే అది జీవితంలో ఒక మరువ లేని ఘాంటిదని,సిద్ధమై సంత వరకు వాటిని పరిష్కరించు కోవాలని—లేకపోతే అశాంతరాలు సంభవించవచ్చును—అనే మనస్తత్వం గల వెంకట్రావుకు గడచిన సంఘటన సింహస్వప్నం అయింది. ఆమెతో మాట్లాడాలనేది వెంకట్రావు ప్రస్తుత సమస్య. ఆ రోజు గడచింది—రాలేదు సరస్వతి.

వెంకట్రావుకు యుగాలు జరుగుతున్నట్లుగా వుంది.

రెండవ రోజు గడచింది. వెంకట్రావులో ఆత్రుత హెచ్చింది. అతనికి ఏమిటోలాగా వుంది. 'ఆమె ఎందుకు రాలేదు? అసలు వస్తుందా వస్తుందా రాదా? మొదటైన ప్రశ్నల పరంపరలు అతని మనస్సులో చిందర వందరగా క్రీడించాయి. అటు వంటి దివ్యమైన విగ్రహాన్ని సొంతకలనా నాకి యోగ్యత తనకు లభించలేదే? అని పాపం వెంకట్రావు కొంచెం విచారపడ్డాడు.

మరునాటిరోజు రాజారావు డ్యూటీకి వచ్చాడు. అతనిలో కనానాపూర్వపు సంఘటన ప్రభావం కొంచెం మిగిలి వుంది. పెద్దరికం అడగడానికి మనస్కరించ లేదు. చిన్న మాస్టరు వెంకట్రావును ఆ విషయం అడగడానికి కొంచెం జంకాడు. ఆ విషయాన్ని మరచి పోవడానికి కొంచెం ప్రయత్నం చేయసాగాడు.

మరి రెండు రోజులు గడిచాయి. ఆమె రాలేదు. వెంకట్రావు బండి వచ్చేసమయానికి స్టేషన్‌కు రావడం ప్రారంభించాడు. ఏమీ లాభంలేదని వివన్నాడు. ఆ రోజు మధ్యాహ్నం బండికి దిగింది సరస్వతి దేవదేవతాకుచ్ఛ స్వప్ని సిల్కు చీరలో నుంచీ కన్నుల శక్తిని ఆయాచితంగా ఆకర్షిస్తున్న ఆకార కరగాలతో.

ప్రతీక్షిస్తున్న వెంకట్రావుకు, రాజారావుకు లోకం మారిపోయింది.

వెంకటయ్యకు సాపేక్ష శాస్త్రం అయింది.

ఆమెను టిక్కెట్టు అడగాలి—ఆమెను మాట్లాడించి మధురమైన ఆమె కంఠంలో నుండి వెలువడ్డ మాటలు వినాలని వెంకట్రావు, రాజారావులకు



“హాలికులైన నేమి?” ఫొటో: శ్రీ మాచవోలు భాస్కర్

ఉత్సుకత ఉలికించి. వెంకటయ్య ఏమీ ప్రయత్నం చేయలేదు.

ప్లాటుఫారం చివరకు టిక్కెట్లకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్న రాజారావుకు “అయ్యోపాపం? ఏం లాభం చేస్తావమ్మా ఆ ఒక్కలోపం లేకపోతే అయినా మనమేంచేస్తాం ఆ నారాయణుడు చిద్విలాసుడు” అని ఇద్దరు ఆడవాళ్లు అనుకోవడం విని వారి వేదాంతాన్ని చూచి నవ్వుకున్నాడు.

వారి వెనక సరస్వతి వస్తుంది.

అంతలో సరస్వతి దిగిన పెట్టెలోనుండి దిగిన టికెట్ కలెక్టర్ సాంబశివరావు ‘అరే!రాజారావు’ అన గానే నిల్చుండిపోయాడు రాజారావు.

‘అరే! నువ్వట్రా. ఎన్ని సంవత్సరాలైందిరా’ లంటూ చెయ్యి గట్టిగా నొక్కాడు. అంతలో సరస్వతి దాటిపోయింది.

‘ఈ ట్రైను ఎప్పుడు వేశార్రా’ రాజారావు నడుస్తున్న సరస్వతి వైపు చూస్తూ అడిగాడు.

“ఈవేళ నుండేరా” అన్నాడు రాజారావు వైపు చూస్తూ.

“అయితే కనబడుతూ వుంటావన్నమాట. టిక్కెట్ అడిగివస్తా నుంచోరా” అన్నాడు దాటిపోయిన సరస్వతిని చూపిస్తూ నవ్వుతూ.

‘ఆ మూగదానికి టిక్కెటెక్కడిదిరా బాబూ. ఎక్స్రేజు చేయకుండా వదిలా ఆమె సౌందర్యాన్ని చూసి. మొత్తానికి భలే ఏక్షన్ చేసిందిలే మాటలు వచ్చునన్నట్లు. కాని మన సంగతి తెలియదుకదరా పాపం! ఎన్ని రోజులనుండి ట్రావెల్‌చేస్తుందో? అన్నట్లు అదేదో అంటారే! బ్రహ్మకైనను బుట్టు రిమ్మతెగులు అని ఆ విషయం ఈమెలో సార్థక్యం అయింది. పాపం! వ్ప్...వ్ప్’ అన్నాడు.

ఈ మాటలు విన్న రాజారావు అలావే స్తంభించిపోయాడు. ఇంతకుముందు తాను ఆడవాళ్లనుండి విన్న మాటలకు అంతరార్థం స్ఫురించింది. ఆ మాటలు రాజారావు వెనుకగా వచ్చి వినిన వెంకట్రావు దిగ్భ్రమ చెందిపోయాడు. అతని స్వప్నలోకం నాశనం అయింది. వెంకటయ్య ఆ మాటలు అర్థం చేసుకొనడానికి ప్రయత్నించసాగాడు.

సరస్వతి ఆమె సౌందర్యంతో అవలోపాన్ని కప్పిపుచ్చుకొంటున్నదని రాజారావు, వెంకట్రావులకు యిప్పుడు అర్థమయింది. వాళ్ల ముఖాల్లో రక్తం కొంతసేపటివరకు స్వస్థానానికి రాలేదు. వారిని నిస్పృహ ఆవరించింది.

వెంకటయ్య చివరకు పాపం అనుకున్నాడు.

కదులుతున్న బండిని ఎక్కుతూ ‘మళ్లీ వస్తా రా!’ అన్న పిలుపుతో రాజారావు, వెంకట్రావు స్పృహలోనికి వచ్చారు.

బండి నల్లని పొగ వదులుతూ తొందరగా సాగిపోయింది.

ముగ్గురూ శిలా ప్రతిమల్లాగా నిలబడి అందంగా, నెమ్మదిగా, మౌనంగా నడుస్తూ దూరమౌతున్న జీవ ప్రతిమను చూస్తూ నిల్చుండిపోయారు ఏదో తెలియని బాధతో. ★

## సోవియట్ గ్రంథాలయంలో భారతీయచరిత్రకు సంబంధించిన అపురూపమైన పత్రాలు

తజకిస్తాన్ రాజధాని అయిన స్టాలినాబాద్‌లోని పిక్లాసీ ప్రభుత్వ గ్రంథాలయం వారు జైన్ [illegible] వ్రాసిన “తాహిరి ఫిరోజ్‌షాహీ” (ఫిరోజ్‌షా [illegible]) అను వ్రాత పత్రాన్ని సేకరించారు.

దిరిసి ఆరు వందల సంవత్సరాల క్రితం కళలను పోషించడంలో ప్రఖ్యాతి గాంచిన ఫిరోజ్‌షా తగ్లక్ కాలంలో నివసించాడు. ఈ ప్రభువు కాలం నాటి ఆర్థిక పరిస్థితులను గురించి, ప్రజల వృత్తులను గురించి, ప్రముఖ సంఘటనలను గురించి వ్రాయబడిన ఈ పత్రం ఆనాటి భారతదేశ చరిత్రపై వెలుగును ప్రసరింప జేస్తున్నది.